క్లుప్తంగా

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న రంగారెడ్డి, లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బాలాజీనగర్‌లోని సాయిబాబా ఆలయ 15వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎల్‌బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచిచ్చరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీ ప్రధాన కార్యదర్శి సందీప్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, కరుణాకర్‌రెడ్డి, భిక్షపతి, కృష్ణాగౌడ్, రాజేశ్, అమర్వాది ప్రసాద్, బీజేపీ నాయకులు నర్సింహారెడ్డి, సంతోష్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సుంత్‌రెడ్డి పాల్గొన్నారు.

హిందూ ధర్మం అతి పురాతన సంస్కృతి



భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తున్న సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి

దిల్‌సుఖ్‌నగర్: హిందూ ధర్మం అతి పురాతన సంస్కృతి అని కుర్తాళం పీఠం పీఠాధిపతులు జగద్గురువు సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి అన్నారు. ఆర్‌కేపురం డివిజన్‌లోని ప్రత్యంగిరా పరమేశ్వరి ఆలయంలో స్వామీజీ ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు. ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్, కుర్తాళం పీఠ పురోహితులు మాచవోలు రమేష్ శర్మ, హేమంత్ శర్మ పాల్గొన్నారు.

కడ్తాల్‌లో పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కడ్తాల్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం కడ్తాల్‌లో స్థానిక ఎస్‌హెచ్‌ఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసుల కవాతు నిర్వహించారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారితో పాటు, ప్రధాన కాలనీల మీదుగా కవాతు నిర్వహించారు. ఎస్‌హెచ్‌ఓ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సీఆర్పీఎఫ్, ఆర్మీ, పోలీసు బలగాలతో కవాతు నిర్వహించామన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఎస్‌ఐ హరిశంకర్‌గౌడ్, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

రాజకీయాలకు అతీతంగా పనిచేద్దాం

ముదిరాజ్ సంఘం నేత నర్సింహ



సమావేశంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం నేతలు

ఇబ్రహీంపట్నం: ముదిరాజ్ కులస్తులను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నేతలు నర్సింహ, మాజీ ఎంపీపీ జయమ్మ, రాములు, రవీందర్, లింగం తదితరులు అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో ఆ సంఘం నేతలు సమావేశమయ్యారు. రెండు రోజుల క్రితం బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన ముదిరాజ్ నేతలను సంఘ పదవుల నుంచి తొలగిస్తూ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించిన ముదిరాజ్ సంఘ నాయకులు స్వచ్ఛందంగా సంఘ పదవులకు రాజీనామా చేయాలని సూచించారు. కులస్తులతో సంప్రదించకుండా, ముదిరాజ్‌లకు సీట్లు కేటాయించని పార్టీకి ఏ విధంగా మద్దతు ఇస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తమకు 4 అసెంబ్లీ స్థానాలు ఇచ్చిందన్నారు. తమ సంఘం రాజకీయాలకు అతీతంగా ముదిరాజ్‌ల అభివృద్ధి, ఐకమత్యం కోసం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో నాయకులు సత్తయ్య, గణేశ్, నరేశ్, వెంకటేశ్, ధనుంజయ్య, యాదగిరి, బుగ్గరాములు, గోపాల్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ది సంక్షేమం.. విపక్షాలది సంక్షోభం

- అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాం
- తెలంగాణపై విషం కక్కుతున్న ప్రధాని
- మొసలి కన్నీళ్లు కారుస్తున్న ప్రతిపక్ష నాయకులు
- మంత్రి సబితారెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న సబితారెడ్డి

కందుకూరు: దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితారెడ్డి అభ్యర్థించారు. కేసీఆర్‌ది సంక్షేమ పాలన.. ప్రతిపక్షాలది సంక్షోభమని విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని 9 గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని మండిపడ్డారు. సాగుకు మూడు గంటలు విద్యుత్ ఇచ్చే కర్ణాటకను, మోడల్‌గా తెస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రానికి నిధులివ్వని ప్రధాని మోదీ.. సందర్భం వచ్చినప్పుడల్లా తెలంగాణపై విషం చిమ్ముతుంటే, బీజేపీ నాయకులు ఆయనను దేవుడిలా కొలుస్తున్నారని మండిపడ్డారు. కారు గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

సబితారెడ్డిని గెలిపించండి

మహేశ్వరంలో సబితారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జయేందర్, మహిళా అధ్యక్షురాలు ఇందిర, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

సబితారెడ్డి గెలుపును ఎవరూ అపలేరు

మహేశ్వరం: మహేశ్వరంలో మంత్రి సబితారెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, హర్షగూడ ఉప సర్పంచ్ రవినాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని హర్షగూడ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ మంత్రిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల కోట్ల నిధులను మంజూరు చేయించి మహేశ్వరం మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. మహేశ్వరాన్ని విద్యానిలయంగా మార్చిన ఘనత సబితారెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

తమ్ముడు ఓటు కారుకే..

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని వినాయక హిల్స్ కాలనీలో బీఆర్ఎస్ కార్పొరేటర్ బోయపల్లి దీపిక ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యువ ఓటర్లను కలుసుకుని కారుగుర్తుకు ఓటు వేసి మరోమారు మంత్రి సబితారెడ్డిని గెలిపించాలని కోరారు. వినాయకహిల్స్ కాలనీ రూపురేఖలు మార్చిన మంత్రిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, సంక్షేమ సంఘాల నాయకులున్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

తుక్కుగూడ: మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ లావణ్య ధీమావ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని 13వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి సబితారెడ్డి మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు రాజు, శ్రీనివాస్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

అల్మాస్‌గూడలో..

బడంగ్‌పేట్: అల్మాస్‌గూడలోని 4వ డివిజన్‌లోని పలు కాలనీల్లో కార్పొరేటర్ స్వప్న, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి సబితారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

హుడాకాంప్లెక్స్: మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సబితారెడ్డి గెలుపును కాంక్షిస్తూ సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని హుడాకాంప్లెక్స్‌లో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి సబితారెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బేర బాలకిషన్, మాజీ కార్పొరేటర్ అనితా దయాకర్‌రెడ్డి, లోకసాని కొండల్‌రెడ్డి, మహేందర్ యాదవ్, ఇంటూరి అంకిరెడ్డి, దర్పల్లి అశోక్, కొండా గిరిగౌడ్, రాజేష్‌గౌడ్, ధరంవీర్‌రెడ్డి, అనూర్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మహేశ్వరంలో సబితారెడ్డి ప్రచారం

మహేశ్వరం: మండల పరిధిలోని ఆకన్‌పల్లి, ఘట్టుపల్లి, రామచంద్రగూడ, పెండ్యాల, కల్వకోల్, దుబ్బచర్ల, సుభాన్‌పూర్, అయ్యవారిపల్లి, దిలావార్‌గూడ, గాంధీనగర్ తండా, కోళ్లపడకల్, పోరండ్ల గ్రామాల్లో నేడు (శనివారం) సబితారెడ్డి ప్రచారం చేస్తారని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఉదయం 7:30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రచారంతో పాటు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



హుడాకాంప్లెక్స్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బడంగ్‌పేట్: ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి

రేపు ప్రజా ఆశీర్వాద సభ

ఆమనగల్లు: కల్వకుర్తి పట్టణంలో ఆదివారం జరిగే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రజా ఆశీర్వాద సభలో ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

మద్యం విక్రయాలపై నిఘా

- బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు
- ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాథ్



ఎక్సైజ్ సీఐ బద్యానాథ్

ఆమనగల్లు: ఎన్నికల నేపథ్యంలో మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్ చెప్పారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమనగల్లు పట్టణంలోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం 'సాక్షి'తో సీఐ బద్యానాద్‌చౌహాన్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలు, విక్రయాలపై నిఘా ఉంచినట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు మద్యం దుకాణాలను తనిఖీ చేసి నిబంధనల ప్రకారం మద్యం విక్రయిస్తున్నారా లేదా అని పరిశీలిస్తున్నామని చెప్పారు. గ్రామాలు, తండాలకు అక్రమంగా మద్యం తరలకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఉన్న బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో నాటుసారా తయారుకాకుండా విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నామని చెప్పారు. నల్లబెల్లం, సారా తయారీకి అవసరమయ్యే ముడిసరుకులు విక్రయిస్తే చర్యలు తప్పవని.. గ్రామాలు, తాండాలు, మరే ప్రాంతంలో గాని మద్యం డంప్‌చేస్తే.. ప్రజలు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నాలుగు మండలాల పరిధిలో ఉన్న హోటల్స్, దాబాలలో మద్యం విక్రయించరాదని సూచించారు. ఫంక్షన్‌హాల్స్, రిసార్ట్స్, ఫాంహౌస్‌లలో జరిగే ఫంక్షన్స్, ఈవెంట్స్‌లలో అనుమతి లేకుండా మద్యం ఉంచరాదని అవసరమైతే నిర్వాహకులు మద్యంకోసం పర్మిట్ తీసుకోవాలని సూచించారు. అక్రమ మద్యం ఉన్నా, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నా, నల్లబెల్లం విక్రయిస్తున్నా ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించాలని లేదా టోల్‌ఫ్రీ నంబర్ 18004252325 కు ఫిర్యాదు చేయవచ్చని సీఐ సూచించారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న పట్నం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి
- ఎంపీపటేల్‌గూడలో ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారంలో వెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజారీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆదిబట్ల మున్సిపాలిటీలోని ఎంపీపటేల్‌గూడలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోనే ఇబ్రహీంపట్నం వెనకబడిన ప్రాంతంగా ఉండేదన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎంతో చేశారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం రవీందర్‌గౌడ్, ఆదిబట్ల మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యులు అబేదాబేగం, గుండ నర్సింహ, లక్ష్మి, పప్పి, అశోక్, జగన్, బాలరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

హస్తినాపురం: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన వనస్థలిపురం ఠాణా పరిధిలో జరిగింది. వనస్థలిపురం పోలీసుల కథనం ప్రకారం... పాపిరెడ్డినగర్ కాలనీకి చెందిన కొర్ర ప్రకాశ్(21) తాను నివాసం ఉండే ఇంట్లో అక్రంగా మద్యాన్ని నిల్వ చేసి బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ప్రకాశ్ ఇంటపై గురువారం రాత్రి దాడి చేశారు. ఆఫీసర్ ఛాయిస్ 90 ఎంల్ బాటిళ్లు 96, ఇంపీరియల్ బ్లూ 45 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని ప్రకాశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

మహిళా సంరక్షణే ధ్యేయం

- పక్షం రోజుల్లో 126 మంది ఆకతాయిల అరెస్టు
- ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషా విశ్వనాథ్



కౌన్సిలింగ్ ఇస్తున్న డీసీపీ ఉషా విశ్వనాథ్

నాగోలు: మహిళల సంరక్షణే ధ్యేయంగా రాచకొండ షీ టీమ్స్ పనిచేస్తున్నాయని రాచకొండ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషా విశ్వనాథ్ అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత 15 రోజుల్లో 126 మంది ఆకతాయిలను రాచకొండ షీ టీమ్స్ పట్టుకున్నాయి. వీరిలో 58 మంది మేజర్స్, 68 మంది మైనర్లు ఉన్నారు. వీరిని షీ టీమ్స్ అరెస్టు చేశారు. శుక్రవారం ఎల్‌బీనగర్‌లోని రాచకొండ సీపీ క్యాంప్ కార్యాలయంలో భూమిక ఉమెన్స్ కలెక్టివ్ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో పట్టుబడిన వారికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ ఉషా విశ్వనాథ్ మాట్లాడుతూ, మహిళలను వేధించే వారికి ఎల్లప్పుడూ మీ కోసం.. మీతో అనే నినాదంతో రాచకొండ షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, బాధితులు నిర్భయంగా, నిశ్చింతగా షీటీమ్స్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు. నిత్యం షీ టీమ్స్ బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, మహిళలను వెంబడిస్తూ వేధించే పోకిరీలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ.. వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. గత నెల అక్టోబర్ 16 నుంచి 31 వరకు 148 ఫిర్యాదులు అందాయని, వీటిపై విచారణ చేసి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. ఈ ఫిర్యాదుల్లో ఫోన్ల ద్వారా వేధించిన ఘటనలు 8, వాట్సాప్ కాల్స్, ఎస్ఎంఎస్‌ల ద్వారా వేధించినవి16, సోషల్ మీడియా ద్వారా వేధించినవి 8, నేరుగా వేధించినవి 116 ఉన్నాయన్నారు. ఇందులో క్రిమినల్ కేసులు 7, పెట్టి కేసులు 55 కాగా, మొత్తం 86 మందికి కౌన్సిలింగ్ ఇచ్చారని తెలిపారు. రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్లే ప్రయాణిస్తున్న ఆరుగురిని పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా జరిమానా వేయించామన్నారు. రాచకొండ పరిధిలో గత నెల అక్టోబర్ 16 నుంచి 31వ తేదీ వరకు రాచకొండ షీ టీమ్స్ 53 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి.. దాదాపు 4160 మందికి మహిళా చట్టాలు, వారి హక్కుల గురించి వివరించామన్నారు. రాచకొండ పరిధిలో మహిళలు, బాలికలు వేధింపులకు గురైతే షీ టీమ్స్ రాచకొండ వాటాప్స్ నం. 8712662111కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశం, ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం, అడ్మిన్ ఎస్‌ఐ రాజు, టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ శాంతిప్రియ, రమ్య, శ్యామల గౌరి పాల్గొన్నారు.

నోటుకు ఓటు అమ్ముకోవద్దు

సామాజిక విప్లవ రణభేరి ఎస్సీ పోరాట వేదిక

ఇబ్రహీంపట్నం: నోటుకు ఓటు అమ్ముకోవద్దని జైభారత్ చేస్తున్న ఉద్యమం అభినందనీయమని సామాజిక విప్లవ రణభేరి ఎస్సీ పోరాట వేదిక కమిటీ సభ్యులు నర్సింగ్ అన్నారు. డబ్బుకు ఓటు అమ్ముకుంటే బతికున్నా శవంతో సమానమంటూ ప్రచురించిన వాల్‌పోస్టర్లను శుక్రవారం ఇబ్రహీంపట్నం అంబేడ్కర్ విగ్రహం వద్ద వారు ఆవిష్కరించారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే...మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమన్నారు. పార్టీలకతీతంగా అభ్యర్థుల ప్రవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థతను పరిగణలోకి తీసుకోని ఓటు వేయాలన్నారు. జైభారత్ ఆధ్వర్యంలో అణగారిన వర్గాలను చైతన్యం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా జస్ట్ ఓట్ క్యాంపెయిన్ చేపట్టడం అభినందనీయమన్నారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గీత, నర్సింగ్ గోపి, సాత్విక్, నరేందర్, ఆంజనేయులు, కార్తీక్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది

బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు



ప్రచారం చేస్తున్న అందెల శ్రీరాములు

హుడాకాంప్లెక్స్: రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, అధ్యక్షుడు సిద్దు ముదిరాజ్‌లతో గడప గడపకూ తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఇంద్రసేనారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వేసిన రోడ్లు, డ్రైనేజీ తప్పా.. కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. పేదలకు అందాల్సిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు, పెన్షన్లు, రేషన్‌కార్డులు 9 ఏళ్లుగా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అరుట్ల సురేశ్, మధుసూదన్‌రెడ్డి, నాగరాజు, జైన్‌బాబు, శివ, కార్తీక్, జంగయ్య, సురేశ్ ముదిరాజ్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు. అలాగే సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్ నగర్‌లో బీజేపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కేసీఆర్‌వన్నీ అబద్ధాలే

- పేదల భూములను గుంజుకుంటున్న సీఎం
- ప్రజలను మోసం చేసిన సబితారెడ్డి
- ఆరు గ్యారంటీలతో అందరికీ న్యాయం
- కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్లార్



ప్రచారంలో ప్రసంగిస్తున్న చేస్తున్న కేఎల్లార్

కందుకూరు: పేదలకు కాంగ్రెస్ హయాంలో భూములిస్తే, ఇప్పుడు ఆ భూములను సీఎం కేసీఆర్ గుంజుకుంటున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్లార్) ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని 13 గ్రామాల్లో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఫాం హౌస్‌లో పడుకుని ప్రజలకు అన్ని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితారెడ్డి కాంగ్రెస్ తరఫున గెలిచి.. బీఆర్ఎస్‌లో చేరి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి ఏమైయిందని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పే వారికి కాకుండా మాటపై నిలబడ్డ కాంగ్రెస్‌కే ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అసైన్డ్, లావణ్య, భూదాన్ భూములకు పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. రైతులు, కౌలు రైతులకు రైతుబంధు, కూలీలకు రూ.12 వేలు, చదువుకున్న యువతులకు స్కూటీలు ఇస్తామని ప్రకటించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తామన్నారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించారు. అందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, సరికొండ మల్లేశ్, వైస్ ఎంపీపీ శమంత, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నర్సింహాచారి, నాయకులు వెంకట్రామ్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, మదన్‌పాల్‌రెడ్డి, నర్సింహ, వీరేశ్, వీరారెడ్డి, రాంరెడ్డి, రంగారెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జగదీష్, ప్రశాంత్‌రెడ్డి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరుకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైస్ ఎంపీపీ శమంత, పార్టీ జిల్లా మైనార్టీ ప్రధానకార్యదర్శి ఎండీ అఫ్జల్‌బేగ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ మల్లయ్యయాదవ్, బీజేపీ నాయకులు గంగుల నిఖిత, రాకేశ్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్లార్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో బడంగ్‌పేట మేయర్ పారిజాత, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు నాయక్, మండల ప్రధానకార్యదర్శి బాబు, ఇంద్రకంటి రాకేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



అమీర్‌పేట గ్రామంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కేఎల్లార్ ఆధ్వర్యంలో..

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ఆరెకటిక సామాజికవర్గానికి చెందిన పలువురు కేఎల్లార్, పీసీసీ సభ్యుడు జి.జానకీరామ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సబితారెడ్డిని ఇంటికి పంపుతాం

మహేశ్వరం: మహేశ్వరంలో బీఆర్ఎస్ అభ్యర్థి సబితారెడ్డిని ఓడించి.. ఇంటికి పంపుతామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్ స్పష్టం చేశారు. శుక్రవారం మహేశ్వరంతో పాటు అమీర్‌పేట్, నందుపల్లి, ఆకన్‌పల్లి, తుమ్మలూరు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. సబితారెడ్డి వెంట నాయకులు తప్పా కార్యకర్తలు లేరని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లాజర్, అల్లె కుమార్, జంగయ్య, శ్రీకాంత్, షఫీ, నర్సింహ, చంద్రమోహన్, శ్రీకాంత్, ప్రవీణ్, ఆనంద్ పలువురు పాల్గొన్నారు.